ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బ్లూ ఎకానమీలో కేరళం రాష్ట్రానికి అపారమైన సామర్థ్యం ఉందని, సహకార రంగం దానిని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు అన్నారు.

2. ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ SIR భాగంగా నోటీసులు జారీ చేసిన వ్యక్తుల ఇళ్లకు బూత్ స్థాయి అధికారులు (BLOలు) వెళ్లి, అవసరమైన పత్రాలను సేకరిస్తారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ లో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటారు.

4. జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడలు 2026లో భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు ఈరోజు రెండు స్వర్ణ పతకాలను గెలుచుకున్నాయి.

-------------------------

**AMIT SHAH-KERALAM**

బ్లూ ఎకానమీలో కేరళం రాష్ట్రానికి అపారమైన సామర్థ్యం ఉందని, సహకార రంగం దానిని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు అన్నారు. కేరళంలోని కుందరలో నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (NCCF) ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి

నుంచి కేంద్రంలో ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకోవడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని అమిత్ షా తెలిపారు.

**S/ B – AMIT SHAH**

**NSD**

-----------------------------

**EC - BLO VISIT HOME**

ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (SIR) సందర్భంగా నోటీసులు జారీ చేసిన వ్యక్తుల ఇళ్లకు బూత్ స్థాయి అధికారులు (BLOలు) వెళ్లి, అవసరమైన పత్రాలను సేకరిస్తారని ఎన్నికల సంఘం ఈరోజు తెలిపింది. ఆ తర్వాత BLOలు ఆ పత్రాలను ECINet ప్లాట్‌ఫారమ్‌లో అప్‌లోడ్ చేస్తారని పేర్కొంది. న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. నోటీసు అందుకున్న వ్యక్తులను ఎన్నికల నమోదు అధికారి విచారణకు పిలవబోరని కమిషన్ స్పష్టం చేసింది. విచారణలు కేవలం అసాధారణ పరిస్థితులలో, ప్రాధాన్యంగా ఆన్‌లైన్ విధానంలో మాత్రమే నిర్వహిస్తామని తెలిపింది. ఒకవేళ విచారణ అవసరమైతే, ఓటరు తరపున హాజరయ్యేందుకు తమ కుటుంబంలోని ఏ వయోజన సభ్యుడినైనా నియమించవచ్చని కూడా కమిషన్ పేర్కొంది.

**NSD**

-----------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటారు. ఇది నెలవారి ప్రసారమయ్యే ఈ కార్యక్రమంలో 138వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, AIR న్యూస్ వెబ్‌సైట్‌లో, News on Air మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. ఇది AIR న్యూస్, దూరదర్శన్ న్యూస్,

ప్రధానమంత్రి కార్యాలయం,   సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ   యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసారం తర్వాత వెంటనే ఆకాశవాణి ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ భాషలలో ప్రసారం చేస్తుంది.

**NSD**

-----------------------------

**AP-RAM MOHAN NAIDU**

ఆంధ్రప్రదేశ్‌ను విమానయాన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా కర్నూలును విమానయాన, డ్రోన్ కార్యకలాపాలకు కీలక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి ఫ్లైట్ ట్రెనింగ్ ఆర్గనైజేషన్ (FTO),   ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీని కర్నూలు విమానాశ్రయంలో ఈరోజు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కేవలం విమానాశ్రయాలపైనే కాకుండా, పైలట్ శిక్షణ, నిర్వహణ, గ్రౌండ్ ఆపరేషన్స్, విమానాశ్రయ నిర్వహణతో కూడిన సంపూర్ణ విమానయాన వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు.

**NSD**

-----------------------------

**MISRI UN**

అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం, ఆ దేశాల వాణిని వినిపించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ స్పష్టం చేశారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 81వ సెషన్‌లో, గ్రూప్ ఆఫ్ 77 (G77) విదేశాంగ మంత్రుల 50వ వార్షిక సమావేశంలో భారత్ తరపున ప్రకటన చేస్తూ, దక్షిణార్ధ దేశాలు కేవలం నియమాలను పాటించే స్థాయి నుండి, వాటిని రూపొందించే స్థాయికి మారేందుకు సమష్టి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**NSD**

-----------------------------

**CJI CHILD DRUG**

పిల్లలలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని కేవలం ప్రజారోగ్య సమస్యగా మాత్రమే కాకుండా, బాలల రక్షణకు సంబంధించిన విషయంగా కూడా చూడాలని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అన్నారు. 'బాల్యాన్ని పునరుద్ధరించడం - మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలను తిరిగి సమాజంలోకి చేర్చడం' అనే అంశంపై ఈరోజు పాట్నాలో జరిగిన ఒక సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల ప్రభావితమైన పిల్లలకు భద్రత, చికిత్స, కౌన్సెలింగ్, పునరావాసం, అలాగే విద్యను కుటుంబ జీవితాన్ని తిరిగి ప్రారంభించేందుకు అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు.

**NSD**

**-----------------------------**

**EVE ASIAN GAMES (EARLY)**

జపాన్‌లో జరుగుతున్న ఐచి-నగోయా ఆసియా క్రీడలు 2026లో భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు రెండూ నేడు స్వర్ణ పతకాలను గెలుచుకున్నాయి. ఆసియా క్రీడల్లో భారత పురుషుల కబడ్డీ జట్టు ఇరాన్‌ను 40-34 తేడాతో ఓడించి స్వర్ణం కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితమైన ఫైనల్ పోరులో భారత మహిళల జట్టు కూడా ఇరాన్‌పై 37-34 తేడాతో విజయం సాధించింది. ఆసియా క్రీడల్లో కబడ్డీ, అథ్లెటిక్స్, షూటింగ్, స్క్వాష్ విభాగాల్లో ఐదు పతకాలను భారత్ సాధించింది. నాలుగు స్వర్ణాలు, పదకొండు రజతాలు, పదమూడు కాంస్యాలతో ప్రస్తుతం పతకాల పట్టికలో భారత్ 10వ స్థానంలో ఉండగా, మొత్తం పతకాల సంఖ్య 28కి చేరింది.

**NSD**

**-----------------------------**

**BANK OPEN SUNDAY**

వినియోగదారుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు రేపు (ఆదివారం) తెరిచి ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సెప్టెంబర్ 26, 27

తేదీల వారాంతపు సెలవులతో పాటు, ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (UFBU) పిలుపునిచ్చిన మూడు రోజుల దేశవ్యాప్త బ్యాంకు సమ్మెను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆదివారం నాడు అన్ని బ్యాంకు శాఖలు, కార్యాలయాలు, ఏటీఎం-అనుసంధాన శాఖలు, కరెన్సీ చెస్ట్‌లు పూర్తిస్థాయిలో పనిచేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి మంజూరు చేసిందని పేర్కొంది. ఇదిలా ఉండగా, మూడు రోజుల బ్యాంకు సమ్మె సందర్భంగా ఉచిత నెలవారీ పరిమితికి మించిన ఏటీఎం లావాదేవీల ఛార్జీలను మాఫీ చేయాలని పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు నిర్ణయించాయి.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) అంచనా వేసింది. బీహార్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా ఐఎమ్‌డి అంచనా వేసింది. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, కేరళ, మాహే, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం తెలంగాణలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే నెలకొంటాయని అంచనా వేసింది.

**NSD**

-----------------------------

**UP-RAIN RECORD**

ఉత్తర ప్రదేశ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. సాధారణ జనజీవనం తీవ్రంగా స్తంభించిపోయింది. రాష్ట్రంలోని 63 జిల్లాలు అతి భారీ వర్షాల బారిన పడగా, ఒక్క రోజులోనే రాష్ట్రవ్యాప్తంగా సగటు కంటే 19 రెట్లు అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

-----------------------------

**JITENDRA SINGH-MAGAZINE**

శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR) 85వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తమిళ, తెలుగు, మరాఠీ, బెంగాలీ  అస్సామీ భాషలలో ఐదు కొత్త ప్రజాదరణ పొందిన సైన్స్ పత్రికలను ప్రారంభించారు. ఈ పత్రికలను CSIR-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రీసెర్చ్ (CSIR-NIScPR) ప్రచురించింది. ఈ పత్రికల విడుదల CSIR-NIScPR ప్రజాదరణ పొందిన సైన్స్ ప్రచురణల పరంపరలో ఒక ముఖ్యమైన విస్తరణ అని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**US- IRAN CONFLICT**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హోర్ముజ్ జలసంధిని 'ట్రంప్ జలసంధి'గా చిత్రీకరిస్తూ ఒక పటాన్ని పంచుకున్నారు. మీడియా నివేదికల ప్రకారం, ఇరాన్‌ను అణ్వాయుధాన్ని సంపాదించుకోవడానికి అనుమతించబోమని ట్రంప్ పునరుద్ఘాటించారు అంతకుముందు, అన్ని అంశాలలోనూ ఘర్షణలు ఆగిపోవడానికి ఏడు రోజుల ప్రక్రియను ఇరాన్ ప్రతిపాదించింది. దీని ప్రకారం  అమెరికా ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని ఎత్తివేయడంతో పాటు, స్తంభింపజేసిన ఇరాన్ నిధులను విడుదల చేయడం,  చమురు సంబంధిత ఆంక్షలను మాఫీ చేయాలి. దానికి ప్రతిగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తుందని ప్రతిపాదించగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు.

**NSD**

-----------------------------

**EC - BLO VISIT HOME**

The Election Commission today said that Booth Level Officers (BLOs) will visit the homes of individuals who have been issued notices during the ongoing Special Intensive Revision (SIR) to collect the required documents. The BLOs will subsequently upload the documents on the ECINet platform. The decision was taken during a meeting held by Election Commission in New Delhi. The Commission clarified that such persons will not be called for hearing by Electoral Registration Officer. It said that hearings will be conducted only in exceptional circumstances, preferably through online mode. The Commission also said that, if a hearing is required, the elector may authorize any adult member of their family to appear on their behalf. SIR has already been completed in 20 States and UTs including Bihar and West Bengal. The Commission reiterated that the order for the SIR issued for all the States and UTs with the unanimous approval of the Commission. The Commission said that any person whose name has been left out during SIR and wants to include their name can apply to the concerned Electoral Registration Officer. The Chief Electoral officer, District Election Officer and Electoral Registration Officer will immediately launch a special drive for enrolment of these electors. The District Election Officers will create adequate number of help desks and hold special camps for the people living in night shelters, labor, poor people and homeless. In view of the request received from CEO Delhi, the period for filing claims and objections has been extended by the Commission till 30th October. The period of disposal of notices and claims and objections has also been extended till 30th November this year.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in his monthly radio programme Mann Ki Baat on Akashvani at 11 AM tomorrow. It will be the 138th episode. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**AP-RAM MOHAN NAIDU**

Union Civil Aviation Minister K. Ram Mohan Naidu said the Centre is working to develop Andhra Pradesh as an aviation hub, with Kurnool being developed as a key centre for aviation and drone activities. Speaking after inaugurating the Orient Flights Aviation Academy, the State's first Flight Training Organisation (FTO), at Kurnool Airport today, he said the focus was not only on airports but on building a complete aviation ecosystem covering pilot training, maintenance, ground operations and airport management. The Minister said the number of airports in the country has increased from 74 in 2014 to about 166 currently. With the aviation sector expanding, the Centre is taking steps to increase the number and capacity of FTOs, particularly in rural and remote areas. He said Kurnool's location, operational airport and favourable weather conditions make it suitable for pilot training. The FTO currently has three aircraft, with plans to increase the fleet to ten. The academy has the capacity to train about 60 students annually. Mr Naidu said the government is also promoting drone activities in Kurnool and would take steps to establish a dedicated DGCA facility for drone testing and certification in the region. He said the Centre is working to establish more FTOs in Andhra Pradesh, including in Kurnool, Kadapa and Rajahmundry, and is also planning an aviation university at Bhogapuram. The Minister said the government would examine measures to increase flight connectivity from Kurnool and provide night-landing facilities at the airport.

**EVE ASIAN GAMES (EARLY)**

Both the Indian men's and women's Kabaddi teams today won gold medals at the Aichi-Nagoya Asian Games 2026 in Japan. The Indian men's Kabaddi team clinched gold, beating Iran 40-34 at the Asian Games. The Indian women's team also edged out Iran in a tense final clash , winning the contest by a 37-34 margin. India has made a strong medal haul at the Asian Games today, adding five medals across Kabaddi, athletics, shooting and squash. Now India are currently placed 10th in the medal standings and its overall tally has reached 28 with four gold, eleven silver and thirteen bronze. In athletics, Sawan Barwal bagged silver in the men's marathon ending India's 44-year wait for a podium finish in the discipline, clocking 2 hours, 11 minutes and 37 seconds. His performance marked a personal best and a new national record. In shooting, Tilottama Sen, Vidarsa K. Vinod and Ashi Chouksey secured silver in the women's 50-metre rifle three-position team event, scoring 1,763 points. In mixed

doubles squash, Joshna Chinappa and Velavan Senthilkumar bagged bronze.

**BANK OPEN SUNDAY**

The Finance Ministry has announced that all public sector banks and Regional Rural Banks will remain open tomorrow (Sunday) for the convenience of customers. The Ministry said that this step has been taken in view of the proposed three-day nationwide bank strike called by the United Forum of Bank Unions (UFBU) from 28th to 30th of this month, coinciding with the preceding weekend holidays of 26th and 27th September. It said that the Reserve Bank of India has granted approval for all bank branches, offices, ATM-link branches and Currency Chests to remain fully operational on Sunday. Meanwhile, Several public sector banks have decided to waive ATM transaction charges above the free monthly limit during the three-day bank strike.

**US- IRAN CONFLICT**

US President Donald Trump has shared a map depicting the Strait of Hormuz as Trump Strait, after rejecting an Iranian seven-day framework aimed at reopening the strategically vital waterway. According to media reports, Trump reiterated that Iran would not be allowed to acquire a nuclear weapon, expressed doubts over Tehran's willingness to comply with his demands, and warned that the possibility of renewed US military strikes against Iran remained high. Iran had earlier proposed a seven-day process under which hostilities would cease on all fronts. In return, the United States would lift its blockade of Iranian ports, release frozen Iranian funds, and waive oil-related sanctions. The proposal also called for the Strait of Hormuz to be reopened. The move follows the suspension of Iranian flights at Iraqi airports after the United States warned that companies and airports providing services to Iranian carriers could face sanctions.

**UP-RAIN RECORD**

In Uttar Pradesh torrential rain is wreaking havoc and normal life is badly disrupted. 63 districts of the state are affected from very heavy rain and the whole state received 19 times more than average rainfall in just one day. The Metrological department has predicted heavy to very heavy rain in several parts of the state. school and colleges remained closed today

due to the prediction of downpour. Administration in all districts is on high alert and people have been advised to not to go out unless it is inevitable. Aakashvani correspondent reports that many parts of the state are witnessing torrential rain from last 36 hours. Roads are submerged underwater and normal life is badly affected. incidents of falling of electric poles trees and deaths from wall collapse are being reported. all major rivers are in spate due to heavy rain. Mandakini river is recking havoc in Chitrakoot district and flowing above the danger mark.

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast very heavy rainfall today over parts of Uttar Pradesh, Uttarakhand, Chhattisgarh and Madhya Pradesh. Moderate to heavy rainfall is also expected during the day in places over Bihar, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Jharkhand, Odisha and Sub Himalayan West Bengal, Sikkim. IMD also predicted thunderstorms and lightning conditions today over Bihar, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Madhya Pradesh, Odisha, Punjab, Uttar Pradesh and Uttarakhand. Similar weather conditions are also expected to prevail over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Chhattisgarh, Jharkhand, Kerala, Mahe, Sub Himalayan West Bengal, Sikkim and Telangana. The Met Department also forecast thunderstorms today in places over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura and Vidarbha.

**JITENDRA SINGH-MAGAZINE**

Minister of State for Science and Technology Dr Jitendra Singh launched five new popular science magazines in Tamil, Telugu, Marathi, Bengali and Assamese on the occasion of the 85th Foundation Day of the Council of Scientific and Industrial Research (CSIR). The magazines were published by the CSIR-National Institute of Science Communication and Policy Research (CSIR-NIScPR). The Ministry said that the release of the magazines mark an important expansion of CSIR-NIScPR's popular science publishing portfolio. It added that the initiative seeks to make credible and engaging scientific knowledge accessible to readers in their respective languages, while also highlighting scientific achievements, innovations and developments from the respective regions.

**MISRI UN**

Foreign Secretary Vikram Misri has emphasized the urgency of UNSC reform to ensure greater voice and representation for developing countries. Delivering India's statement at the 50th Annual Meeting of Foreign Ministers of the Group of 77 (G77) at the 81st session of the UN General Assembly in New York, Mr. Misri called for a collective efforts to enable the Global South to move from being rule-takers to rule-shapers. He also underscored the continued relevance of the G77 in advancing people-centric and development-oriented multi lateralism.

**CJI CHILD DRUG**

Chief Justice of India Surya Kant said that drug abuse among children should be viewed not only as a public health issue but also as a matter of child protection. He was speaking at a seminar on Restoring Childhood-Preventing Drug Abuse and Re-integration of Children in Need of Care and Protection in Patna today. The Chief Justice stressed the need to ensure that children affected by substance use are provided safety, treatment, counselling, rehabilitation and opportunities to resume education and family life. Highlighting the importance of early intervention, he said families, schools, teachers, health professionals and community workers can play a crucial role in identifying signs of vulnerability before they develop into a crisis. Justice Surya Kant highlighted the importance of educational continuity, safe family environments and aftercare in the rehabilitation process. He said reintegration should not merely mean the physical return of a child to a home or school, but restoration of the child's place in family, educational and community life without stigma.

**AMIT SHAH-KERALAM**

Union Home and Cooperation Minister Amit Shah today said that the blue economy holds immense potential for Kerala's future, and the cooperative sector must be able to tap into it. He was speaking while inaugurating various development initiatives under the aegis of the

National Cooperative Consumers' Federation of India, NCCF at Kundara in Keralam.

He pointed out that ever since independence, people had always demanded a separate Ministry of Cooperation at the Centre. After the Narendra Modi government came to power, steps were taken in this regard, which proved highly beneficial to farmers.

The 'She Mart' concept will provide an excellent platform for women entrepreneurs to connect with the market. NCCF will open more than 25,000 retail outlets. He added that the Government of India is pleased to initiate all its schemes and initiatives in Kerala.

Sri Shah also visited the stall featuring cooperative sector products. Union Minister of State Suresh Gopi, State Ministers M. Liju, P. C. Vishnunadh, N. K. Premachandran MP, BJP State President Rajiv Chandrasekhar MLA and others attended the event.